


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
బుధవారం | 28 మే 2025









కడపలో అట్టహాసంగా ప్రారంభమైన తెలుగుదేశం రాష్ట్ర మహానాడు సభ వేదికపై ఆశీనులైన ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోల శ్రీబాలవీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్, టిడిపి జిల్లా అధ్యక్షులు, పర్యాటక శాఖాభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, శాసనసభ్యులు బీఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎం కొండయ్య, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఏలూరి సాంబశివరావు, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, వైపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు, జిల్లా ముఖ్యనేతలు ఆశీనులైయ్యారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

### భారీగా రక్తదానం చేసిన దరిశి తెలుగు తమ్ముళ్లు - కడప మహానాడులో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ




దర్శి, మేజర్‌న్యూస్: తెదేపా అధిష్టానం అప్పగించిన బాధ్యతల నిర్వహణలో నేను సైతం అంటూ దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. కడప గడపలో ప్రారంభమైన మహానాడు పండుగలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ రక్తదాన శిబిరం బాధ్యతలను చేపట్టారు. మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్‌లు పాల్గొన్నారు. టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటి, విద్యా మంత్రి నారా లోకేష్‌బాబు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌లు అప్పగించిన బాధ్యతలో నిమగ్నమయ్యారు. అక్కడ డాక్టర్‌గా సేవలందించడం చూస్తున్న పలువురు నేతలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీని అభినందించారు. వైద్యశిబిరానికి నిర్వహణ బాధ్యతలను ఒక డాక్టర్ చేపట్టడంతో నేతలందరూ సంతోషం వ్యక్తం చేశారు. దర్శి నియోజకవర్గం, తాళ్లూరు మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, తాళ్లూరు మండల టిడిపి మాజీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, టిడిపి నాయకులు నవ్వులూరి విద్యాసాగర్‌లు రక్తదానం చేశారు. నియోజకవర్గం లోని ముఖ్య నాయకులు దర్శి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.





## ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రన్న పాలన

### కడప వేదికగా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి నాంది

### ప్రజాసంక్షేమ అభివృద్ధికి ఆరు శాసనాలు

### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

సూర్యప్రతినిధి, ఒంగోలు

విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, కారణజన్ముడు ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్య మంత్రి చంద్రబాబు రాష్ట్ర సమగ్రాభివృద్ధి ప్రజా సంక్షేమం దిశగా పాలన సాగిస్తున్నారని, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. కడప మహానాడు కమలాపురం ఇన్చార్జిగా కొనసాగుతున్న ఎమ్మెల్యే ఏలూరి నాయకులు కార్యకర్తలతో మహానాడుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల పండుగ మహానాడు అన్నారు. ఎన్టీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం ప్రతి ఏటా నిర్వహించే మహానాడు వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. కడప గడ్డ వేదికగా తెలుగు దేశం జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని వెల్లడించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సంక్షేమానికి ఈ వేదిక ద్వారా పలు నిర్ణయాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. యువ నేత మంత్రి నారా లోకేష్ మహానాడు నా తెలుగు కుటుంబం పేరుతో ఆరు శాసనాలను ప్రకటించారని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర స్థితిగతులను మారుస్తుందని



ఆయన వెల్లడించారు. తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని , సీఎం చంద్రబాబు తెలుగుజాతి అభ్యున్నతి భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలిచారన్నారు. పేదలను సంపన్నులుగా చేసేందుకు, అన్నదాతలను రారాజుగా నిలిపేందుకు నూతన ఆవిష్కరణలకు రూపకల్పన చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నా తెలుగు కుటుంబం పేరుతో యువనేత లోకేష్ ప్రవేశపెట్టిన 1. తెలుగు జాతి విశ్వ ఖ్యాతి, 2. పేదలకు సేవలో సోషల్ రీయింజినీరింగ్స్ , 3. స్త్రీ శక్తి, 4. అన్నదాతకు అండగా, 5. యువగళం, 6. కార్యకర్తే అధినేత శాసనాలు దేశానికే దిక్సూచిగా ఆదర్శంగా మారనున్నాయన్నారు. కడప గడ్డపై మహానాడు ఓ నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందని తెలియజేశారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## రీసర్వే దరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలి

### సీసీఎల్ఏ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి



సూర్య ప్రతినిధి బాపట్ల: రెవిన్యూ సదస్సులలో రీ సర్వే లో నమోదైన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని సిసిఎల్ ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి జయలక్ష్మి తెలిపారు. రెవెన్యూ అంశాలపై మంగళవారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశం ద్వారా జిల్లా నుంచి కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జయలక్ష్మి చెప్పారు. పర్యావరణ విపత్తు సమయంలో ఏదైనా సంఘటనలు జరిగితే తక్షణమే ఏపీ రాష్ట్ర పర్యావరణ విపత్తు నిర్మూలన, నిర్వహణ సంస్థకు సమాచారం ఇవ్వాలన్నారు. ఘటనకు సంబంధించిన వివరాలు వాట్సాప్ ద్వారా పంపాలని కలెక్టర్లకు సూచించారు. సముద్రంలో అల్పపీడన ద్రోణి వంటివి ఏర్పడగానే అకాల వర్షం, ఉరుములు, మెరుపులు పిడుగుపాటుతో ప్రమాదాలు జరగవచ్చన్నారు. నష్టాల నివారణపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్లు లవన్న, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కడప మహానాడు ప్రాంగణంలో టిడిపి శ్రేణులు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: కడప మహానాడు ప్రాంగణంలో జరిగే మూడు రోజుల వేడుకలకు భట్టిప్రోలు మండలం నుండి పలువురు తెలుగుదేశం పార్టీ శ్రేణులు మంగళవారం ఉదయం బయలుదేరి మధ్యాహ్నం మహానాడు ప్రాంగణానికి చేరుకున్నారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో పలు వాహనాలలో మంగళవారం తెల్లవారు జామున బయలుదేరి పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మహానాడు ప్రాంగణంలో జరిగే కార్యక్రమాల లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ సర్వాంగ సుందరంగా మహానాడు ప్రాంగణం పసుపు రంగులతో అలంకరించి, పసుపు శోభతో ఉట్టిపడుతున్నదన్నారు. ప్రాంగణంలో పలువురు మంత్రులను,పలు నియోజకవర్గాల శాసనసభ్యులు, నాయకులను కలుసుకోవడం జరిగిందన్నారు. సాయిబాబాతో పాటు మం డల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ యడ్ల జయశీలరావు,డొక్కు శ్రీనివాసరావు, గాత్రం భావన్నారా యణ, కంభం సుధీర్‌లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికలకు సూచనలిస్తున్న సూపర్వైజర్ అమృతవాణి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: బాలికలకు సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు వేమూరు సెక్టార్ సూపర్వైజర్ అమృతవాణి తెలిపారు. మంగళవారం వేమూరు పాఠశాల ఆవరణలో కిశోర బాలికలకు సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన సదస్సు జరిగింది.ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు తమ వివరాలను ఆన్లైన్లో ఉంచరాదన్నారు. ఎక్కువసేపు సెల్ ఫోన్ వాడకూడదన్నారు. తమ పాస్వర్డ్ వివరాలను తల్లిదండ్రులకు తప్ప బయట వ్యక్తులకు ఇవ్వకూడదన్నారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలు,అంగన్వాడీలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలి: కలెక్టర్






సూర్య ప్రతినిధి బాపట్ల: మనిషి దయనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని యోగా చేయడం వల్ల ఆరోగ్య ంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మంగళవారం యోగాంధ్ర క్యాంపెన్లో భాగంగా స్థానిక భావనారాయణ స్వామి గుడి ఎదురు గల రథం బజార్లో యోగా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక యోగ ట్రైనర్ ధూళిపాళ్ల శైలజ బోధనలతో పలు యోగాసనాలను కలెక్టర్ అధికారులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని యోగా తగ్గిస్తుం దని, మనిషి ఆయుషు పెరుగుతుందని, యోగ మన దైనందిని జీవితం లో భాగంగా అలవాటు చేసుకోవాలన్నారు. జూన్ 21న అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం పురస్కరించుకొని విశాఖపట్నంలో ఐదు లక్షల మందితో నిర్వహించే మాస్ యోగ కార్యక్రమానికి ప్రధాని, సీఎం పాల్గొంటారని తెలిపారు. నెల రోజులు పాటు జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 20 25 క్యాంపెయిన్ లో భాగంగా మే 31న పోలీస్ కావత్ మైదానంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికు మార్, ఎంపీ తెన్నేటి, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సమక్షంలో నిర్వహించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగా ధర్ గౌడ్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డిఎంహెచ్వో విజయమ్మ, జిల్లా పౌర సరఫరాల ఇంచార్జ్ అధికారి లవన్న, పురపాలక కమిషనర్ రఘునా థరెడ్డి, బాపట్ల తహసిల్దార్ సలీమా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని మండల విద్యాశాఖాధికారి బూదాటి సుధాకరరావు అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర శిక్ష రాష్ట్ర కార్యాలయం ఆదేశాల మేరకు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు మెరుగైన విద్యను అందించుటకు బాపట్ల జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అద్దంకి మండలము నందు బడిఈడు పిల్లలు ఎవ్వరు కూడా బడిబయట వుండకూడదు బడిలోనే ఉండాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ నెల 13 నుండి జూన్ 9 వరకు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను (న్యూ ఎన్రోల్ మెంట్ డ్రైవ్ ) ఇంటింటి సర్వే ద్వారా గుర్తించడం జరిగుచున్నదని మండల విద్యాశాఖాధికారి బూదాటి సుధాకరరావు తెలియజేశారు. 0 నుండి 18 సంవత్సరాల లోపు వినికిడి లోపం,దృష్టిలోపం,మానసిక వైకల్యం, శారీరక అంగవైకల్యం, ఆటిజం,మొదలగు 21 రకాల వైకల్యాలుగల పిల్లలను గుర్తించి వారిని సమీప ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయించడం జరుగుచున్నదన్నారు. సర్వేలో భాగంగా మంగళవారం అద్దంకి పట్టణంలోని గుర్రాల కాలనీలో భవిత కేంద్రం ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు, పాలపర్తి యోనాలు సందర్శించి సర్వే నిర్వహించి ముగ్గురు వైకల్యం గల పిల్లలను గుర్తించారు. మండలంలోని వివిధ పాఠశాలలో నమోదైన ప్రత్యేక అవసరాలు కలిగిన ప్రతి పిల్లవానికి ప్రభుత్వం నెలకు 300 రూ.చొప్పున సంవత్సరానికి 3000 రూ.మరియు బాలికలకు అదనంగా స్టైఫండ్ రూపంలో 2000 ప్రతి సంవత్సరం తల్లుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగుతుందని, వారికి అవసరమైన వినికిడి యంత్రాలు, వీల్ చైర్లు, ట్రై సైకిల్స్,మొదలగు ఉపకరణాలు అందించడం జరుగుతుందని, భవిత కేంద్రంలో ప్రతిరోజు స్పీచ్ థెరపీ, బిహేవియర్ మోడీఫీకేషన్,ఫిజియో థెరపీ, ఇతరుల సహాయం లేకుండా వారిపనులు వారే స్వయంగా చేసుకోనుటకు ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని యం.ఈ.ఓ. సుధాకరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు,పాలపర్తి యోనా,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కడప జిల్లాకు వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును తొలగించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పవిత్రమైన కడప జిల్లాకు దేశంలో అత్యంత అవినీతి రాజకీయ నాయకు డిగా పేరు పొందిన మాజీ సిఎం వైయస్ రాజశేఖరరెడ్డి పేరును వెంటనే తొలగించాలని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు సిఎం చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు రాసిన బహిరంగ లేఖలో డిమాండ్ చేశారు. తక్షణమే వైయస్ రాజశేఖర రెడ్డి పేరును కడప కు తీసివేసి,దేశంలో అత్యంత నిజాయితి సిఎం గా పేరుగాంచిన 1961 లో ఆంధ్రప్రదేశ్ దళిత సిఎం దామోదరం సంజీవయ్య పేరును కర్నూల్ జిల్లాకు, దళిత,బలహీన వర్గాల ఇళ్ళ పట్టాల కోసం ఆమరణ నిరాహార దీక్ష లో ప్రాణ త్యాగం చేసిన వంగవీటి మోహన్ రంగా పేరును కృష్ణ జిల్లా కు పెట్టాలని కూటమి ప్రభుత్వాన్ని కాపు ఉద్యమ నేత వేల్పూరి డిమాండ్ చేశారు.బలహీన వర్గాల,గిరిజన నేతల పేర్లను ప్రముఖ జిల్లా లకు పెట్టాలని వేల్పూరి కోరారు. వైయస్ రాజశేఖర రెడ్డి లాంటి అవినీతి వ్యక్తి పేరు వల్ల సమాజంలో యువత అవినీతి పరులు గా మారి,ఆంధ్రప్రదేశ్ అవినీతి ప్రదేశ్ గా మారుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిఎం పదవి కోసం వైయస్ రాజశేఖర రెడ్డి హిందూ-ముస్లిం సోదరుల మధ్య చిచ్చు పెట్టడంతో,మర్రి చెన్నారెడ్డి సిఎం గా ఉన్న సమయంలో హైదరాబాద్ పాతబస్తీలో 400 మంది అమాయక ప్రజలు హత్యకు గురయ్యారని శ్రీనివాసరావు గుర్తుచేశారు.



## గొప్ప సంఘసంస్కర్త కందుకూరి: రావూరి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సామాజిక రుగ్మతలను, మూఢనమ్మకాలను రూపుమాపి వితంతువుల విధి రాతలను మార్చి వారి బతకులలో వెలుగు బాటలు చూపిన కందుకూరి వీరేశలింగం పంతులు గొప్ప సంఘసంస్కర్త అని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహారావు అన్నారు. మంగళవారం కందుకూరి వీరేశలింగం పంతులు 106వ వర్ధంతి సందర్భంగా జరిగన సభలో సాహితి భారతి కోశాధికారి ఆదం షఫి మాట్లాడుతూ తెలుగులో తొలి నవల, తొలి వితంతు వివాహం, తొలి బాలబాలికల సహవిద్యాపాఠశాలను, తొలి తెలుగు నాటకాన్ని కూడా కుందుకూరి రూపొందించారని వారి జన్మదినాన్ని తెలుగు నాటక రంగ దినోత్సవంగా ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామరాజు కాళిదాసు, కస్తూరి శ్రీనివాస రావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, ఎం జాకబ్ సాహితి భారతి రచయతలు తదితరులు కందుకూరి వీరేశలింగం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## సబ్సిడీపై పశువుల దాణా పంపిణీ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్:రైతు శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వేమూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు అన్నారు. వేమూరు మండలం వేమూరు గ్రామంలోనీ వ్యవసాయ మార్కెట్ నందు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీ పై పశువుల దాణా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు పశువుల దాణాను పంపిణీ చేసిన జొన్నలగడ్డ విజయబాబు మాట్లాడుతూ రైతుల అవసరాలకు అనుగుణంగా విత్తనాల దగ్గర నుండి ఎరువులు,పురుగు మందులు సకాలంలో అందించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. అదేవిధంగా దళారులను నమ్మకుండా నేరుగా ప్రభుత్వానికి పంటలను అమ్మిన ప్రతి రైతుకు 24 గంటల్లోపు నగదు వారి ఖాతాలకు జమ చేయబడిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పాడి పరిశ్రమ ఎంతో లాభదాయకమని ప్రతి ఒక్కరూ పాడి పశువులను పెంచి తద్వారా పాడి పరిశ్రమను అభివృద్ధి పరచాలని విజయబాబు కోరారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఎడి జనార్దన్,మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పి ధరలకే మద్యం అమ్మకాలు



నగరం, మేజర్ న్యూస్ : మద్యం అమ్మకాల్లో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ఎంఆర్పీ ధరలకే అందించాలని, ప్రభుత్వ నిబంధనలు లైసెన్సీదారులు తప్పని సరిగా పాటించాలని జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి బి. వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం సాధారణ తనిఖీలో భాగంగా ఆయన స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని తనిఖీ చేసి. అనంతరం లైసెన్సుదారులతో మాట్లాడుతూ మద్యం షాపుల ప్రక్కన సిట్టింగ్ పెట్టి మద్యం తాగించటం నేరమన్నారు. కొనుగోలుదారులతో క్యూఆర్ కోడ్‌లను స్కానింగ్ చేయించాలని, మద్యం షాపుల్లో రాత్రివేళల్లో అమ్మకాలు చేయకూడదన్నారు. ఎక్సైజ్ సిబ్బంది నిత్యం మద్యం షాపులను తనిఖీ చేసి లోటుపాట్లు గుర్తించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్, లైసెన్సీదారులు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రిజర్వాయర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయండి: కలెక్టర్




సూర్యా ప్రతినిధి బాపట్ల: కొరిశపాడు రిజర్వాయర్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. యర్రం చినపోలి రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతిపై మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ నుండి 1.33 టీఎంసీలతో బాపట్లలో 20 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కొరిశపాడు రిజర్వాయర్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్దేశించిందని, వాటికి సంబంధించిన పనులపై ఆయన సంబంధిత ఇంజనీర్లను ఆరా తీశారు. రిజర్వాయర్ పనులలో మిగిలిన పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కలెక్టర్ కు వివరించారు. మిగిలిన పనులను పూర్తి చేయుటకు కావలసిన నిధుల కొరకు ప్రతిపాదన పంపించడమైనదని, అందులో భూ సేకరణకు 6.65 కోట్లు మంజూరు చేశారని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వివరించారు. ఈ మంజూరు చేసిన మొత్తంలో రైతులకు చెల్లించాల్సిన 3.6 ఎకరాలకు సంబంధించి, ఫీడర్ కెనాల్ పనులకు గాను కావాల్సిన 41 ఎకరాల భూమి కొనుగోలుకు సరిపోతాయని వివరించారు. భూ సేకరణకు సంబంధించిన బకాయి బిల్లుల చెల్లింపుకు సత్వర చర్యలు తీసుకోవాలని గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్ట్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రిజర్వాయర్ పనులు కొరకు ప్రభుత్వం రెండు కోట్ల నిధులు మంజూరు చేసిందని, ఈ పనులను చేయుటకు తూర్పుపాలెం, పెద్దూరు గ్రామస్తులు నిరాకరిస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి ఇంజనీర్లు తీసుకువచ్చారు. తూర్పు పాలెం, పెద్దూరు గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి రిజర్వాయర్ వలన కలిగే ప్రయోజనాలను వివరించి, ప్రభుత్వం విడుదల చేసిన నిధుల మేరకు పనులు చేయుటకు అనుమతివ్వాలని, వారికి నచ్చజెప్పి, ఒప్పించాలని చీరాల ఆర్డీవో కి కలెక్టర్ ఆదేశించారు. కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు జలాశయ ముంపు ప్రాంత ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు ప్రత్యేక ఉప కలెక్టర్ సిహెచ్ విజయ జ్యోతి కుమారి, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జె. శ్రీహరి, ఎం రవి, డిఇ లు ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం: జడ్పిటిసి సభ్యులు నర్రా







నిజాంపట్నం, మేజర్న్యూస్: నిజాంపట్నం, మేజర్ న్యూస్: ప్రజలు నివాసముండే గ్రామాలను పంచాయతీ అధికారులు సుందరంగా తీర్చిదిద్దాలని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య అధికారులకు సూచించారు. మండల కేంద్రమైన నిజాంపట్నం పంచాయతీ కార్యాలయంలో మంగళవారం కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన స్వచ్ఛ గ్రామ సభ కార్యక్రమంలో సుబ్బయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ ప్రజలు ప్లాస్టిక్ సంచులను వినియోగించడం ఆపేయాలన్నారు. గోను సంచులలో నిత్యవసర సరుకులు కానీ, ఏ ఇతర వస్తువులుగాని తీసుకువెళ్లాలని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతున్నారని ఆయన స్ఫూర్తిని మన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ నియోజకవర్గంలోనే ఉన్న ప్రతి గ్రామాలలో మౌలిక వసతులు కల్పనలో నిధులు మంజూరు చేసి గ్రామాలు అభివృద్ధి చేయాలనే దృఢకల్పంతో ఉన్నారని చెప్పారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర భాగంలో అధికారులే కాక ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఆయన తెలియజేశారు. మరో ముఖ్య అతిథి ఎంపీడీవో నర్రా నాగ లక్ష్మీ మాట్లాడుతూ వర్షాకాలం వచ్చినందున ప్రజలు రోగాల బారిన పడకుండా గ్రామాలలో చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఆమె అధికారులు సూచించారు. ప్లాస్టిక్ నిషేధంపై గ్రామ సభలో ప్రజలకు అవగాహన కల్పించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తడి పొడి చెత్త వేరు పరిసేల గ్రామ సభలో అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. మురుగు నీరు డ్రైనేజ్ కాలవలను ఎప్పటికప్పుడు పూరీకి తీసి దిగువ ప్రాంతాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లుకు లేనివారు సచివాలయాల్లో మరుగుదొడ్లు నిర్మాణం కొరకు దరఖాస్తులు పెట్టుకోవాలని ఆమె చెప్పారు. వైస్ ప్రెసిడెంట్ మార్కండేయులు, ఎంపీటీసీ గ్రామంలో కుక్కలు, పందులు బెడద ఎక్కువగా ఉన్నాయని అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి ఎం .రవిశంకర్, సర్పంచ్ కట్టా పోలేరమ్మ, సచివాలయ సిబ్బంది, వార్డ్ మెంబర్లు, ఆశా వర్కర్లు, శానిటేషన్ కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సెల్‌ఫోను వాడకంలో జాగ్రత్తలు తీసుకోవాలి

చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: సెల్ ఫోన్ వాడకంలో బాలికలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని మోదుకూరు సెక్టార్ సూపర్వైజర్ నగరాజుకుమారి అన్నారు. మంగళవారం చిన్న గాదెలవర్రు అంగన్వాడి కేంద్రంలో కిశోరీ వికాసం కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో సూపర్వైజర్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై బాలికలు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. సోషల్ మీడియాలో సైతం తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజలందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కిశోరీ బాలికలు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

**వేమూరు మండలం జంపని సెక్టార్ పరిధిలో...**

జంపని సెక్టార్ సూపర్వైజర్ మాధవి ఆధ్వర్యంలో వెల్లబాడు అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం కిశోరీ వికాసం కార్యక్రమం జరిగింది. సమావేశంలో మాధవి మాట్లాడుతూ సైబర్ నేరాల నియంత్రణకు ప్రజలందరూ కృషి చేయాలి అన్నారు. బాలికలు సెల్ఫోన్లను ఎక్కువగా వాడరాదు అన్నారు. బాల్య వివాహాల ను బలవంతంగా నిర్వహిస్తే బాలికలు హెల్ప్ లైన్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ 181, పోలీస్ స్టేషన్ హెల్ప్ లైన్ 100 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది కిశోరీ బాలికలు పాల్గొన్నారు.



## సైన్సు లేనిదే సమాజం లేదు: గుంటుపల్లి సుబ్బారావు



చీరాల, మేజర్న్యూస్: సైన్సు లేనిదే సమాజం లేదని ఆదిమానవుడు నేటి సమాజంలో అత్యున్నత స్థాయికి ఎదిగాడంటే దానికి సైన్స్ మూల కారణమని హైమా హాస్పిటల్ ఎండి డాక్టర్ గుంటపల్లి సుబ్బారావు అన్నారు. మంగళవారం స్థానిక గడియార స్తంభం సెంటర్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పుస్తకాలు పిలుస్తున్నాయి అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రభావంతో ప్రజలు పుస్తకాలు చదవడం మానేశారని పుస్తకాలు చదవడం వల్ల శాస్త్రీయ విజ్ఞానం అలవడుతుందన్నారు. విద్యార్థి దశనుండే సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉంటే శాస్త్రీయ సమాజం నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. అనంతరం జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు మాట్లాడుతూ జ్ఞాన సంపాదనకు పుస్తకాలే సాధనాలన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షులు భాస్కర రావు, డివిజన్ నాయకులు బిరుదు పిచ్చయ్య హేమంత్ కుమార్, యుటిఎఫ్ బాపట్ల జిల్లా సహాధ్యక్షులు బండి బిక్షాలు బాబు, మాల్యాద్రి కుర్ర శ్రీనివాసరావు, లింగం జయరాజు, నారప రెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయునికి కదిలి ఫలార్చన



అద్దంకి, మేజర్న్యూస్ సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో వారికి కదిలి ఫలార్చన పూజా కార్యక్రమాన్ని మంగళవారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ప్రాతఃకాల సుప్రభాతం గోపూజ బిందెతీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం అలంకరణ తదుపరి వేదపండితులు అర్చకులు ఉభయ దాతలు వేదస్వస్తి మంగళవాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ చేశారు. వినాయక, సుబ్రహ్మణ్య స్వామి వారికి జీవధ్వజ ఉత్థ్వవాహనానికి నారికేళఫల సమర్పణ తదుపరి గణపతి పూజ ఋత్విక్వరుణ తదనంతరం 11 ఆవృత్తములుగా దేవస్థానం వేదపండితులు అర్చకులు దశసహస్రకదళీఫలపూజ కార్యక్రమము నిర్వహించారు. తదనంతరం స్వామివారికి మహానివేదన పంచహారతులు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా అద్దంకి పట్టణానికి చెందిన ఘంటసాల శ్రీనివాసరావు రాధిక దంపతుల వ్యవహరించారు. పూజ అనంతరం దేవస్థానం వేదపండితుల అర్చకులు ఉభయదాతలను, భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంగళవారము అమావాస్య విశేషమైన పర్వదినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు సూచనల మేరకు ఆలయ సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## 29న ఆచార్య నాగార్జునుని విగ్రహావిష్కరణ



కర్లపాలెం, మేజర్ న్యూస్. బాపట్ల ప్రాంతం ఒకప్పుడు సుప్రసిద్ధ బౌద్ధ క్షేత్రంగా అలరారిందని ఫోరమ్ ఫర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ భట్టిప్రోలు,బుద్ధాం, ఎట్రవానిపాలెం ,నందాయపాలెం గ్రామాల్లో బయల్పడిన బౌద్ధ స్థూప, చైత్య విహారాలు,బుద్ధుని బొమ్మలు,శిలాఫలకాలు వంటి బౌద్ధ అవశేషాలే ఇందుకు సాక్ష్యమన్నారు. యాజలి గ్రామం కూడా రెండవ బుద్ధుడైన ఆచార్య నాగార్జునుడి జన్మస్థలం కావడం విశేషమని తెలిపారు. ఆచార్య నాగార్జునడి జన్మస్థలమైన యాజలి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఆయన విగ్రహాన్ని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విగ్రహాన్ని 29వ తేదీ గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ జె .వెంకట మురళి ఆవిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని వివరించారు.

## నమస్తే పథకంతో వేస్ట్ పిక్కర్ల జీవన ప్రమాణాల వృద్ధి




చీరాల, మేజర్న్యూస్: మండల పరిధిలోని చీరాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ భాగస్వామ్యంతో చెత్త కాగితాలు ప్లాస్టిక్ డబ్బాలు సేకరించి జీవనం సాగించే కార్మికుల నమోదు కార్యక్రమాన్ని చీరాల పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాఠశాల సమీపంలో గల రోశయ్య కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ స్టేట్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం (నమస్తే) పథకంలో భాగంగా నేడు వేస్ట్ పిక్కర్ల నమోదు ప్రక్రియ చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ పథకం ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరుకునేవారు, జుట్టు సేకరించేవారికి అనధికార పారిశుధ్య కార్మికులకు, వృత్తిపరమైన గుర్తింపు కార్డులు, సామాజిక భద్రత, ఆర్థిక అభివృద్ధి, ఆరోగ్య ప్రయోజనాలు కల్పించుటకు తోడ్పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో చీరాల పురపాలక సంఘం ఏఈ గీతాశ్రీ, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కో ఆర్డినేటర్ భగవాన్ దాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, ప్రవీణ్, మున్సిపల్ సిబ్బంది మోహన్ రావు, తిరుమలరావు, వీరస్వామి వివిధ సచివాలయ శానిటరీ కార్యదర్శిలు, డిబిఆర్ సి ప్రతినిధులు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# మహానాడుకు తరలివెళ్లిన పెద్దదోర్నాల నేతలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: తొలి రోజు మహానాడుకు పార్టీ సీనియర్ నేతలు తెలుగుదేశం మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, టి.ఎన్.టి.యుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, వల్లపునేని కాశయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, తెలుగు యువత నాయకులు బట్టు రితిక్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఎస్కే మంజూరు తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడులో పాల్గొనేందుకు పెద్ద దోర్నాల నుండి ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మంగళవారము ఉదయానికి కడప నగరంకు చేరుకున్నారు. తొలిరోజు మహానాడు తరలి వెళ్లారు. దోర్నాల తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున్రెడ్డి మాట్లాడుతూ మహానాడుకు కూడా తాను హాజరు కావడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం ఏర్పడిన తెలుగుదేశం పార్టీ సూర్యచంద్రులు ఉన్నంత కాలం, అలాగే తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన అన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. అట్టడుగు వర్గాల సంక్షేమమే ధ్యేయంగా టిడిపి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కడప నగరంలో జరుగుతున్న పార్టీ మహానాడు దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని టిడిపి రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం నాయకులు భారీ ఎత్తులో పాల్గొన్నారు.

## మహానాడు వేడుకల్లో ఎమ్మెల్యే బిఎన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: కడప జిల్లాలో ఈనెల 27వ తేదీన జరిగిన మహానాడు వేడుకలలో సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్‌తో పాటు ఒంగోలు, గిద్దలూరు, కందుకూరు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, ముత్తుముల అశోక్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కడప అమీన్‌పీర్ దర్గాని దర్శించుకున్న ఎమ్మెల్యే



బాపట్ల మేజర్ న్యూస్: అమీన్ పీర్ దర్గాను దర్శించుకున్న బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ. మహానాడు నిర్వహణ కమిటీ మెంబర్ గా మొదటిరోజు మహానాడు కార్యక్రమం ముగింపు అనంతరం మంగళవారం కడప లో ఉన్న అతి పవిత్రమైన అమిన్ పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ అమిన్ పీర్ దర్గాని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఆ అల్లా దయ తో ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలి అని అన్నారు. ఎమ్మెల్యే తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి, పర్సనల్ పిఏ అల్లూరి వర్మ తదితరులు ఉన్నారు.

## రఘుకుల పాట కొండలస్వామికి సన్మానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కొండలు స్వామి పాడిన రగుకుల తిలక రారా పాట దేశ విదేశాలలో ప్రాచుర్యం పొంది తెలుగు వారి ఖ్యాతిని పెంచిందని రాష్ట్ర పోలీసు సంఘం మాజీ అధ్యక్షులు దలవాయి సుబ్రహ్మణ్యం అన్నారు. కర్లపాలెం మండలం చింతాయపాలెం నడుంపాలెం లోని అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద కొండలు స్వామిని శాలువా, పులమాలలతో ఘనంగా ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కొండలస్వామి ఆలపించిన రఘుకుల తిలకరారా పాట ప్రపంచ వ్యాప్తంగా యుట్యూబ్ ,పేస్ బుక్ ట్రేడ్ అయి పలువురి ఆధ్యాత్మిక, సినీ ప్రముఖులు, రాజకీయ నాయకుల మన్ననలను అందుకొన్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సోషల్ మీడియా లో సంచలం అవ్వడంతో పాటు రగుకుల తిలక రారా పాటను కోట్ల మంది రీల్స్ చేశారు. ఆ పాటను కోటి యాభై లక్షల మంది వీక్షించడం హర్షణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సోమరౌతు శ్రీనివాసరావు,నరాలశెట్టి సీతారామయ్య, తోటకూర వెంకటేశ్వరరావు,విడుదల సురేష్ ,పెదమల్లు రామకృష్ణ,మెండు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహానాడుకు తరలిన అద్దంకి తమ్ముళ్లు







అద్దంకి, మేజర్‌న్యూస్: కడప జిల్లాలో 27,28,29 మూడు రోజుల పాటు జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి అద్దంకి తెలుగు తమ్ముళ్లు హాజరయ్యారు. కొంత మంది సోమవారం సాయంత్రానికి కడపకు చేరుకోగా మరికొంతమంది మంగళవారం ఉదయం అద్దంకి నుంచి బయల్దేరారు. రక్తదాన శిబిరంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నాగినేని రామకృష్ణ 30వ సారి రక్తదానం చేశారు. మహానాడులో తాను రక్తదానం చేయడం ప్రతిసారి ఆనవాయితీగా వస్తున్నట్లు చెప్పారు. రక్తదానం చేసిన నాగినేని రామకృష్ణ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించి సర్టిఫికెట్ ను అందించారు. ఆయనతో పాటు గోగులమూడి రాజశేఖర్, ఇడవలపాటి రాకేష్ లు రక్తదానం చేశారు. వీరితోపాటు పెంట్యాల రామాంజనేయులు, సురేష్ ఉన్నారు. మహానాడు వేదిక వద్ద సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామిని అద్దంకి తెలుగు తమ్ముళ్లు కలిశారు. మహానాడు ముగిసే వరకు నేతలంతా అక్కడే ఉండేవిధంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.



## మహానాడులో నాగేంద్రచారి రక్తదానం

పామూరు, మేజర్‌న్యూస్: కడపలో జరిగిన మహానాడు కార్యక్రమంలో పామూరు పట్టణ టిడిపి కార్యదర్శి నొస్సం నాగేంద్ర చారి రక్త దానం చేశారు. మంగళవారం మహానాడు ప్రాంగణంలో ఎన్టీఆర్ దాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమ ంలో టిడిపి మండల యువ నాయకుడు లక్ష్మీ నరసా పురం ఎంపీటీసీ సభ్యుడు బొల్లా నరసింహారావు, పామూ రు పట్టణ టిడిపి అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, టిడిపి పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ (కావేరి) పాల్గొన్నారు.

# నేడు టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు







సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: టిడిపి వ్యవస్థాపకులు, తెలుగు ప్రజల ఆరాధ్యదైవం, తెలుగుజాతిని విశ్వవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చిన మహనీయులు, మాజీముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను బుధవారం ఉదయం సిఎస్‌పురం మండల టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య కూటమి శ్రేణులకు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయం ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం అభిమానుల ఆనందోత్సాహాల మధ్య కేక్ కటింగ్ నిర్వహించబడునని అనంతరం కడపలో జరుగుతున్న మహానాడు చివరిరోజు గురువారం నిర్వహించనున్న భారీ బహిరంగసభకు సంబంధించి సమావేశం నిర్వహించనున్నట్లు మండలం లోని తెలుగుదేశం, జనసేన, బిజెపి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య తెలిపారు.

## మహానాడుకు వెళ్లిన టిడిపి నేతలు





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: కడప గడ్డమీద జరిగిన మహానాడు పండుగ కార్యక్రమానికి తొలి రోజు పాల్గొనటం జరిగింది. అలాగే యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబుని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్.టీ.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్యలు కలిశారు.

## మహానాడుకు తరలిన శ్రేణులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవనీయులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాలతో కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి కర్లపాలెం మండలం నుంచి 4 కార్లలో 25 మంది టీడీపీ పార్టీ నాయకులు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో కర్లపాలెం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యేపూరి భూపతి రావు, బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు నక్కల వెంకట స్వామి, కర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజీ,టి.డి. పి సీనియర్ నాయకులు యూనిట్ ఇంఛార్జి మాడా శ్రీనువాసరావు, నల్లమోతు వారి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లె చిన్న, బాపట్ల నియోజకవర్గ ఐటిడిపి ఉపాధ్యక్షులు ఆట్ల బాలశంకర్ రెడ్డి నాయకులు పిట్టు తిరుమలరెడ్డి , జంపని రామకృష్ణ, కేసని ఏసుబాబు, కట్టా శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

## మహానాడులో నారపుశెట్టి పాపారావు



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల పండగ కడప గడపలో మహానాడు అత్యంత వైభవంగా ప్రారంభమైంది దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు టిడిపి నాయకులు మహానాడు కార్యక్రమానికి తరలి వెళ్లారు. మాజీ ఎమెల్యే పాపారావు వెంట తాళ్లూరు యంపిపి తాటికొండ శ్రీనివాసరావు, సంగా తిరుపతి రావు, నవులూరి విద్యా సాగర్, తాళ్లూరు మాజీ మండలపార్టీ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, కనిగిరి ఎ.యం.సి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, తడికమల్లి సుబ్బారావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ జయంతి సందర్భంగా దర్శిలోని స్థానిక బీసీ సంఘం కార్యాలయంలో నందమూరి అభిమానుల సేవా సంఘం ఆధ్వర్యంలో ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న పుట్లూరు శివా కుటుంబ సభ్యులకు రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ధరణికోట పిచ్చయ్య, షేక్ మునీర్ బాషా, అడపాల భూపతి నాయుడు, ఎస్.డి.మోదిన్, ఆచంటి శివ రామకృష్ణ, జేపీ వెంకట్రావు, నూకల హరికృష్ణ, ధరణికోట రామయోగి శ్రీను, డి.శ్రీను ఆర్మీ, సిహెచ్ఎస్ రత్నం, కారుమంచి బాల కాశిం, గంగవరపు కాశయ్య, షేక్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి: తహసీల్దార్



చీమకుర్తి మండల పరిధిలో గల రేషన్ డీలర్లు అందరూ సమయపాలన పాటించి ప్రజలకు నిత్యావసర సరుకులు సకాలంలో అందజేయాలని చీమకుర్తి మండల తహశీల్దారు ఆర్.బ్రహ్మయ్య సూచించారు. చీమకుర్తి మండల తహసీల్దార్ కార్యాలయంలో చీమకుర్తి మండలంలోని అందరూ రేషన్‌డీలర్లతో సమావేశం నిర్వహించారు. గతంలో ఎండియూ వాహనాల ద్వారా నిత్యావసర వస్తువులు పంపిణీ జరుగుతుండగా ప్రస్తుత ప్రభుత్వం సదరు ఎండియూ వాహనాలను నిలిపి వేసి రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు నిత్యావసర వస్తువులు అందజేయాలని తెలిపినందున రేషన్ డీలర్లు అందరూ జూన్ నెల నుండి కార్డుదారులకు నేరుగా వారి రేషన్ దుకాణాల వద్ద నిత్యావసర సరుకులు ప్రతి నెల 1వ తేదీ నుండి 15 వ తేదీ లోపు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు వారి షాప్‌ల వద్దనే రేషన్ అందజేయాలని మధ్యాహ్న సమయం 12 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వికలాంగులకు మరియు వృద్ధులకు వారి ఇంటి వద్దకే రేషన్ సరఫరా చేయాలని తెలిపారు. డీలర్లు ఎటువంటి అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలు. తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ రాజ్యాలక్ష్మి మాట్లాడుతూ ప్రతి డీలర్ రేషన్ షాప్‌ల నందు స్టాక్ రిజిస్టర్లు, రేషన్ షాప్ బోర్డులు, నిత్యావసర సరుకుల ధరల వివరములు, నిల్వలు నమోదు చేయాలని రేషన్ దుకాణాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. జూన్ ఒకటో తేదీన పండుగ వాతావరణంలో ప్రజా ప్రతినిధుల ద్వారా రేషన్ సరఫరా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ వంశీ, సీనియర్ అసిస్టెంట్ సురేష్ మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## మహానాడుకు తరలివెళ్లిన నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: కడపలో మంగళవారం ప్రారంభమైన మహానాడుకు పొదిలి నుంచి నాయకులు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిఎ హరి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, ఉప్పలపాడు కోఆపరేటివ్ బ్యాంక్ సొసైటీ అధ్యక్షులు ఉలవ గోపి, విద్యుత్ శాఖ కాంట్రాక్ట్ తానికొండ వెంకటరావు, నాయకులు గోగినేని రమణయ్య ఉన్నారు.



## వేసవి విజ్ఞాన శిబిరంతో విజ్ఞానం, వినోదం

ఒంగోలు, మేజర్‌న్యూస్:జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం వేసవి విజ్ఞాన శిబిరంలో కార్యక్రమాలలో భాగంగా 25వ రోజు 65 మంది విద్యార్థినీ,విద్యార్థులు హాజరయ్యారు. వేసవి విజ్ఞాన శిబిరంను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం వేసవి విజ్ఞాన శిబిరంలో కార్యక్రమాలు జరుగుతున్నాయని, పిల్లలకు కథలు చెప్పటం,వారితో చెప్పించడం, డ్రాయింగ్, ఆర్ట్, క్రాఫ్ట్,చిత్రలేఖనం, గుడ్ హ్యాండ్ రైటింగ్ వ్రాయటం నృత్యం, యోగా, స్పోకెన్ ఇంగ్లీష్ మొదలగు వివిధ కళలందు అనుభవజ్ఞులైన వారు స్వచ్ఛందంగా వచ్చి పిల్లలకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంచి కంటి వెంకటేశ్వరరావు, టి.శ్రీనివాసరావు, దాసరి లక్ష్మీ ప్రసాద్, సృష్టి ఆర్ట్స్ అకాడమీ టి.రవీంద్ర, వి.వెంకయ్యలు శిక్షణ నేర్పించారు. వేసవి విజ్ఞాన శిబిరంను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మనిషి బాగుండాలంటే వ్యాయంతోపాటు యోగ కూడా సాధ్యపడుతుందని ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎంపీ రమణమూర్తి ఆధ్వర్యంలో యోగాతో శిక్షణ కార్యక్రమం సచివాలయ సిబ్బందిచే యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు సుమారు రెండు గంటల పాటు ప్రతి మండల పరిషత్ కార్యాలయంలో యోగపై శిక్షణ కార్యక్రమం చేపట్టాలని లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమం చేపట్టారని ఎంపీడీవో పేర్కొన్నారు. క్షణ నిర్వాహకులు ఎన్‌టి ప్రసాద్ మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక ఒత్తిడి ప్రశాంతమైన వాతావరణం యోగాతోనే సాధ్యపడుతుంది అన్నారు. ఈ యోగ కూడా పది అంశాల శిక్షణపై సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈఓఆర్‌డి కొండలరావు, షరీఫ్, పంచాయితీ కార్యదర్శి ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి



బహుముఖ ప్రజ్ఞాశాలి బాల్య వివాహాల నిర్మూలన కోసం ఉద్యమించిన గొప్ప సంఘసంస్కర్త మూఢనమ్మకాలపై యుద్ధం ప్రకటించిన కలియుగ యోధులు కందుకూరి వీరేశలింగం పంతులు. సామాజిక కార్యకర్తగా రచయితగా వీరేశలింగానికి అనేక లక్షణాలున్నాయి. అవసరమైతే చిరిగిన చోక్క తోడుక్కొ కాని ఒక మంచి పుస్తకం కొనుక్కో అనే గొప్ప నినాదం చేశారు.

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో మంగళవారం కందుకూరి వీరేశలింగం పంతులు వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయవాది డి.సిద్దయ్య హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కందుకూరి విరేశలింగం సంఘసంస్కర్త, బాల్య వివాహాల నిర్మూలనకోసం పాటుపడుతూనే వితంతు వివాహాలకు పిలుపునిచ్చారు దేశంలో మొట్టమొదటి వితంతూ వివాహం ఆయనే జరిపించారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్.ప్రసన్న కుమారి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బి. రామిరెడ్డి, పారా లీగల్ వాలంటీర్ ఏ.మధుసూదన్ రావు, యువ ప్రగతి పథం వ్యవస్థాపకులు ఎస్.డి ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో రక్తదానం చేసిన తెదేపా నేతలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, సాగర్ తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు మహానాడు కార్యక్రమంలో రక్తదానం చేశారు. కార్యక్రమంలో పిన్నిక రమేష్, రాచకొండ వెంకటరావు, ఐ.శ్రీనివాసరెడ్డి, వేణుబాబు, పాశం సూరిబాబు, వెలుగు సుబ్బారావు, పేరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చాముండేశ్వరి దేవస్థానంలో షేక్ బుజ్జి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కర్ణాటక రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన మైసూరు చాముండేశ్వరి దేవస్థానంలో మంగళవారం మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి(సర్పంచ్) ప్రత్యేకపూజలు చేశారు. మంగళవారం ఉదయం వైశాఖ మాసం అమావాస్య సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో షేక్ బుజ్జి, బెంగుళూరుకు చెందిన మాజీకార్పొరేటర్ డి.మునిరాజ్, రమేష్, సికే గౌడ,మురళి ఉన్నారు.

## పేస్‌లో ముగిసిన 'ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో ఐ.ఓ.టి అప్లికేషన్లు'



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజీ వేదికగా కాకినాడలోని జె.ఎన్.టి.యు.కె లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం, ఒంగోలులోని పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ త్రిపుల్–ఈ విభాగంతో కలిసి, ఐదు రోజుల వ్యవధిలో"ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో ఐ.ఓ.టి, దాని అప్లికేషన్లు" అనే అంశంపై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో జె.ఎన్.టి.యు.కె పరిధిలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి 50 మంది ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ 'విద్యావేత్తలు పరిశ్రమ–సంబంధిత సాధనాలు, సాంకేతికతలకు గురికావడం చాలా అవసరం. ఇటువంటి కార్యక్రమాలు విద్యా–పరిశ్రమ అంతరాన్ని తగ్గిస్తాయి. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఇంజనీర్ల సృష్టిని సాధ్యం చేస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.కె మూర్తి, జె.ఎన్.టి.యు.కెలోని త్రిపుల్–ఈ విభాగం, యు.సి.ఇ. సమన్వయకర్త, ప్రొఫెసర్ డాక్టర్ కె.వెంకట రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ డాక్టర్ పి.సుబ్బారావు, ఎఫ్రోనిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీ.ఈ.ఓ డి.రామకృష్ణ, త్రిపుల్–ఈ విభాగాధిపతి, కో–ఆర్డినేటర్ బి.నాగరాజు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మహానాడులో మండల నాయకులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరై వివిధ రకాల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం జాతీయ నాయకుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అన్న దివంగత నేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయాన్ని అణగారిన ప్రజలకు చేరువ చేసిన నటభూషణుడు కళాతల్లి ముద్దుబిడ్డ పేదల పాలిటి పెన్నిధి తెలుగు జాతికి పేరు తెచ్చిన ధీరుడు కీ.శే ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాల పక్కన ఫోటో దిగి ఆనందాన్ని వ్యక్తం పరిచారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి, కనిగిరి నియోజకవర్గం తెలుగు రైతు ఉపాధ్యక్షులు గాయం రామిరెడ్డి, మండల కార్యదర్శి చీకటి వెంకటసుబ్బయ్య, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కూడలి అరుణాదశరథ, ఐటిడిపి కోఆర్డినేటర్ కొటికల బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రేషన్ షాపులకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు వస్తే ఎంక్వైరీ చేసి కఠిన చర్యలు తీసుకోనున్నట్టు సంతనూతలపాడు తాహసిల్దార్ వేమూరి ఆదిలక్ష్మి హెచ్చరించారు. సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన మండల స్థాయి రేషన్ డీలర్ల సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రభుత్వం ఎండియు. ఆపరేటర్ల వ్యవస్థను రద్దు చేసినట్టు తహసిల్దార్ ఆదిలక్ష్మి పేర్కొన్నారు. జూన్ 1వ తేదీ నుండి సంబంధిత ప్రాంతాల్లో రేషన్ డీలర్లు విధిగా షాపులను ప్రారంభించాలని ఆమె తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు విధిగా షాపులను తెలిసి సమయపాలనను పాటించాలని తహసీల్దార్ ఆదిలక్ష్మి హెచ్చరించారు. రేషన్‌కు సంబంధించి కార్డుదారుల నుండి ఫిర్యాదులు వస్తే చర్యలు కలవన్నారు. ప్రజలకు అందుబాటులో రేషన్ దుకాణాలు ఉండాలన్నారు. తూనికల కొలతలు శాఖచే కాటాలకు సీల్ వేయించాలన్నారు. రేషన్ దుకాణంలో విధిగా ధరలు పట్టిక, స్టాక్‌ను బ్లాక్ బోర్డులో ఉంచాలన్నారు. జూలై నెల నుండి రేషన్ షాపులకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తాహసిల్దార్ ఆదిలక్ష్మి హెచ్చరించారు. జూన్ నెల నుండి రేషన్ షాపులపై ముమ్మర తనిఖీలు కలవని ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసిల్దార్ బి రాజ్యలక్ష్మి ఈ సం దర్భంగా హెచ్చరించారు. 65 సంవత్స రాలు పైబడిన వారికి, దివ్యాంగులకు వారి ఇంటి వద్ద రేషన్ ను ఇవ్వాలని డిప్యూటీ తహసీల్దార్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. రేషన్ దుకాణం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ గుణ వంశీ, రెవెన్యూ కార్యాలయ సివిల్ సప్లై ప్రతినిధి ఎం.వి.రమణ, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

### బాలికలు వ్యక్తిగత వివరాలను షేర్ చేయవద్దు



కొల్లూరు, మేజర్‌న్యూస్: బాలికలు చాట్ చేస్తున్నప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని కొల్లూరు సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం పెసరలంక అంగన్వాడి కేంద్రంలో కిశోరీ వికాసం కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడుతూ బాలికల వ్యక్తిగత వివరాలను ఆన్ లైన్ లో షేర్ చేయకూడదన్నారు. పరాయి వ్యక్తులతో ఎక్కువ సంభాషణలు జరపరాదన్నారు. బాలికలు తమ పాస్వర్డ్ ను ఎప్పుడు బహిర్గతం చేయకూడదన్నారు. పాస్వర్డ్ లను ఎప్పటికప్పుడు మార్పు చేయాలన్నారు. సమావేశంలో అంగన్వాడి సిబ్బంది, కిశోరీ బాలికలు పాల్గొన్నారు.

### మంత్రి గొట్టిపాటి చొరవతో చిన్నారికి వైద్యం



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలంలోని మణికేశ్వరం గ్రామానికి చెందిన గండి ఇషాంత్ కు అత్యవసర శస్త్రచికిత్స నిమిత్తం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక సిఫారసు చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ముందస్తు వైద్య ఖర్చులు నిమిత్తం రూ.80,000/-(ఎనభై వేల రూపాయలు) మంజూరు అయినవి. మంత్రి గొట్టిపాటి ఆదేశాల మేరకు ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా సంబంధిత మంజూరు పత్రాన్ని ఇషాంత్ తండ్రికి అందించారు. ఆయనతో పాటు గ్రామ తెదేపా నేతలు పాల్గొన్నారు.

### నాటుసారాతో జీవితాల్లో అంధకారం




చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటుసారా నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా చీరాలలోనిరాంనగర్, ఆదినారాయణపురం, ఈపూరుపాలెం, వాడరేవు, సునామి కాలని, రామాపురం గ్రామాలలో నవోదయం 2.0 ప్రత్యేక కార్యక్రమంపై కళాజాత నిర్వహించారు. నాటికి సందర్భంగా నాటుసారా వినియోగాలపై కలుగ దుష్ప్రభావాలపై కళాజాతాలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ డబ్బు కోసం నాటు సారా విక్రయాలు జరిగితే.. జీవితాలే అంధకారంలో మునిగిపోతాయన్నారు. ముఖ్యంగా ఇటువంటి విధానాలతో కొన్ని కుటుంబాలే సర్వనాశనం అయిన పరిస్థితులు అనేకం ఉన్నాయని చెప్పారు. నాటుసారా క్రయ విక్రయాలకు ప్రజలందరూ దూరంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజర్ ఇమ్మానుయేలు, ప్రాజెక్ట్ డైరెక్టర్ సయ్యద్, నాగూర్ బాషా, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

### ఖాదర్ మోహిద్దీన్ కుటుంబానికి సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ మోహిద్దీన్ మరణించారు. పేరలి నరసయ్య మరియు తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పేరలి బాలకృష్ణమూర్తి గారి సహాయ సహకారంతో గ్రామస్తులు బాహుబలి, షేక్ సుభాని,కనగాల సుభాని మస్తాన్ తదితరులు 5000 రూపాయలు మట్టి ఖర్చులకు అందించడం జరిగింది. డాక్టర్ బాలకృష్ణ మూర్తి గారు ఖాదర్ మోహిద్దీన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## రాచూరి పెద్దమ్మతల్లి ఉత్సవాలపై సమావేశం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఈనెల 30వ తేది నుండి ప్రారంభం కానున్న స్థానిక వి.ఆర్.నగర్ నందు మహిమాన్వితమైన అమ్మవారు శ్రీరాచూరిపెద్దమ్మతల్లి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకుని శాంతిభద్రతలకు సహకరించాలని పామూరు సిఐ భీమానాయక్, యస్ఐ ఆర్.సుమన్ గ్రామపెద్దలకు సూచించారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో పెద్దమ్మతల్లి ఉత్సవాలపై సియస్ పురం పట్టణానికి చెందిన పురప్రముఖులు, వివిధ సామాజిక వర్గాల నాయకులు, గ్రామపెద్దలు,దేవస్థానం నిర్వాహక ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఉత్సవాల వివరాలను అడిగి తెలుసుకుని వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రతినిధులు తమ సంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని వివాదాలకు ఘర్షణలకు తావులేకుండా నియమ నిబంధనల ప్రకారం ఉత్సవాలు జరుపుకోవాలని సాంస్కృతిక కార్యక్రమాలకు అనుమతి తీసుకుని పోలీ సులు సూచించిన మేరకు నిర్వహించాలని చట్టాన్ని అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటా మని అన్నివర్గాల ప్రజలు శాంతియుతంగా స్నేహపూర్వక వాతావరణంలో పెద్దమ్మతల్లి ఉత్సవాలు జరుపుకోవాలని శాంతిభద్రతలకు పోలీసువారికి సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐ భీమానాయక్, యస్ఐ ఆర్.సుమన్, గ్రామపెద్దలు, పురప్రముఖులు, దేవస్థానం కమిటీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## సచివాలయాలను సందర్శించిన ఎంపిడివో





కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నల్లగుంట్ల, దద్దవాడ సచివాలయాలను స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మయ్యలు కలసి మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని రికార్డులను పరిశీలించి సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వం గ్రామ వార్డు సచివాలయాల ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఒక్కొక్కటిగా సమీక్షించి సిబ్బం దికి సూచనలు సలహాలు ఇస్తూ ప్రభుత్వానికి ఎటువంటి చెడ్డ పేరు లేకుండా కార్యక్రమాలు నిర్వహించాలని ఎప్పటికప్పుడు కార్యక్రమాల గురించి ప్రజల్లో అవగాహన పరచాలని సిబ్బం దికి సూచించడం జరిగింది. అలాగే ప్రస్తుతం జరుగుతున్న యోగా ఆంధ్ర సర్వేకి సంబంధిం చిన వివరాలను అడిగి తెలుసుకుని, సర్వే చేస్తున్న తీరును పరిశీలించి, సర్వేను త్వరిత గతిన పూర్తి చేస్తూ పై అధికారులకు ఎప్పటి కప్పుడు సమాచారం అందిస్తూ అందుబా టులో ఉండాలని తెలియజేశారు. వరల్డ్ ఎన్వి రాన్మెంట్ డే ను పురస్కరించుకొని ప్రభుత్వం ఈనెల 22 నుండి జూన్ నెల 5 వరకు నిర్వహించాల్సిన కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయం పరిధిలో ప్లాస్టిక్ నిషేధం పారిశుద్ధ్యం తదితర అంశాలపై అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని తెలియజేశారు.

### మజ్జిగ పంపిణీ



కర్లపాలెం, మేజర్ న్యూస్.వేసవి తాపం తీరేందుకు వాసవి క్లబ్ అందిస్తున్న మజ్జిగ చలివేంద్రం 15 రోజుకు చేరుకుందని వాసవి క్లబ్ మాజీ మండల అధ్యక్షులు కోడూరి చంద్రశేఖర్ అన్నారు.కర్లపాలెం ఐలాండ్ సెంటర్ లోని పాత బస్ స్టాండ్ సమీపంలో వాసవి క్లబ్ ,వాసవి క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కిరాణా షాపుల గుమ్మాస్తా ల సహకారంతో వేసవి మజ్జిగ, మంచినీరు చలివేంద్రంను నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కిరాణా అసోసియేషన్ గుమ్మాస్తాలు కొల్లిపర సాయి,వై బాబు,ఏ. శ్రీనివాసరావు, మణికంఠ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు




### కమ్యూనిస్టు పార్టీలు బలోపేతం దేశానికి అవసరం: సిపిఐ

పామూరు, మేజర్‌న్యూస్: కమ్యూనిస్టు పార్టీలు బలోపేతం కావలసిన అవసరం ఎంతైనా దేశానికి ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక గుజ్జుల ఎలమందారెడ్డి భవన్‌లో సిపిఐ మండల ఆరవ మహాసభ ఇర్రి వెంకట రెడ్డి, వజ్రాల సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మన్నేపల్లి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం ఏర్పడి డిసెంబర్ 26 నాటికి వంద సంవత్సరాలు పూర్తిచేసుకొని శత జయంతి ఉత్సవాలను దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది అమరులైనారన్నారు. ఎన్నో త్యాగాలు, పోరాటాలు చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది అన్నారు. నేడు దేశం మతోన్మాదుల కారణంగా ప్రమాదంలో పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.రవీంద్రబాబు, సయ్యద్ మౌలాలి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పోతల ప్రభాకర్‌లు తదితరులు పాల్గొన్నారు.

### మంగళగిరి ఎయిమ్స్‌కు బస్సు సౌకర్యం కల్పించాలి



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల అతి తక్కువ ఖర్చుతో అధునాతన వైద్య సేవలు అందుతున్న మంగళగిరి ఎయిమ్స్ వైద్యశాలకు చీరాల నుండి ప్రత్యేక బస్సు సదుపాయం కల్పించాలని మంగళవారం భారతీయ జనతా పార్టీ నాయకులు చీరాల ఆర్టీసీ డిఎం శ్యామల కుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మెరుగైన వైద్యం అవసరపడితే చీరాల నుంచి విజయవాడ, హైదరాబాద్, గుంటూరు ప్రాంతాలలో కార్పొరేట్ వైద్యశాలకు వెళుతూ అనేకమంది పేద ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇందుకు ప్రధాన కారణం మంగళగిరి ఎయిమ్స్ కు రవాణా సదుపాయం లేకపోవడంతోనే అని చెప్పారు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి చీరాల ప్రజల కోరుతున్న బస్సు సదుపాయాన్ని త్వరితో గతిన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో చీరాల బిజెపి పట్టణ అధ్యక్షురాలు భవాని, భరణిరావు, సుజాత, అయ్యప్ప, సాయి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కారణంగా జగన్ పర్యటన రద్దు



## విలేకరుల సమావేశంలో వెల్లడించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

పొదిలి, మేజర్ న్యూస్: పొగాకు రైతులకు అండగా నిలబడాలనే ఉద్దేశంతో బుధవారం పొగాకు బోర్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టనున్న జగనన్న పోరుబాట కార్యక్రమం భారీ వర్షాల కారణంగా రద్దు అయిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, వైకాపా జిల్లా పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, గిద్దలూరు, కంభం మాజీ శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు, ఉడుముల శ్రీనివాసరెడ్డి లు తెలిపారు. స్థానిక దర్శి రోడ్డులోని ఎస్సార్ పెట్రోల్ బంక్ ఎదురు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కోసం ఏర్పాటుచేసిన హెలిపాడ్ వద్ద మంగళవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పొగాకు రైతుల కష్టాల కష్టాలు తెలుసుకొని వారికి అండగా నిలబడాలని ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ పొదిలి పొగాకు బోర్డును సందర్శించేందుకు బుధవారం రానున్న నేపథ్యంలో వాతావరణ శాఖ అధికారులు సూచించిన ఆదేశాల మేరకు పర్యటన రద్దు చేసుకున్నారని చెప్పారు. అది త్వరలోనే జగనన్న పోరు బాట కార్యక్రమ వివరాలు తెలియజేస్తామన్నారు. ఈ విషయాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతు సంఘం నాయకులు, రైతులు గమనించాలని వారు కోరారు. సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మెట్టు వెంకటరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ వై వెంకటేశ్వర్లు, కొనకనమిట్ల ఎంపీపీ మూరబోయిన మురళి కృష్ణ యాదవ్, జడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, మండల కన్వీనర్ మోర శంకర్ రెడ్డి, కొత్తపులి బ్రహ్మారెడ్డి, వైకాపా నాయకులు తలమల్ల సుబ్బారావు, కొత్త పులి బ్రహ్మారెడ్డి, వర్షం ఫిరోజ్, మందలపు శ్రీనివాసరెడ్డి, బేత ప్రకాష్ రెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ పాతకోట వెంకటరెడ్డి, మునగపాడు సర్పంచ్ నబి తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో మండల అధ్యక్షుడు వెంగయ్య, నాయకులు



సి.ఎస్.పురం, మేజర్న్యూస్:తెలుగుదేశం ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా స్థానికంగా ఏర్పాటు చేసిన ఒంగోలు పార్లమెంట్ పరిధి ప్రతినిధుల నమోదు కేంద్రంలో సభ్యత్వాన్ని నమోదు చేయించుకుని అనంతరం మహానాడు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభ సందేశాన్ని తిలకించారు. ఈ సందర్భంగా వెంగయ్య మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరగని విధంగా మహానాడు ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నట్లు తెలిపారు. మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, క్లస్టర్ ఇంచార్జి యన్.సి. మాల కొండయ్య, కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్), సి.ఎస్.పురం పట్టణ టిడిపి అధ్యక్షుడు తోట చిన్నా, చావా చంద్రశేఖర్, పలువురు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో నిందితుడి అరెస్ట్

ముండ్లమూరు, మేజర్న్యూస్: గంజాయి కేసులో నిందితుడిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ఈదర గ్రామంలో జరిగిన గంజాయి కేసులో నలుగురు నిందితులను సిఐ వై.రామారావు, అప్పటి ఎస్సై నాగరాజు అరెస్ట్ చేసి వారి వద్ద 5గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని రిమాండ్ పంపారు. ఆ గంజాయి కేసులో 5వ నిందితుడు నాగులూరి వెంకటేశ్వర్లు కుమారుడు సిద్దు ఉరఫ్ తిరుపతయ్య మంగళవారం ముండ్లమూరు తాళ్లూరు బస్టాండ్ లోని వేబ్రిడ్జి కాటా వద్ద అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి. బి.లక్ష్మీనారాయణ తెలిపారు. గంజాయి కేసులో 5వ నిందితుడైన సిద్దు అప్పటి నుండి దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నాడని, అరెస్టు చేసిన నలుగురు ముద్దాయిలను బెయిల్ పై విడుదల చేయగా వారిని కలిసేందుకు వచ్చిన నాగులూరి సిద్దును ఎస్ఐ కె.కమలాకర్ తమ సిబ్బందితో అరెస్ట్ చేశారని తెలిపారు. గంజాయి కేసులో నిందితుడైన నాగులూరి సిద్దును అరెస్ట్ చేసిన సిఐ వై.రామారావును, ఎస్ఐ కె.కమలాకర్, సిబ్బంది మహేష్, రవి శంకర్లను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, డి.ఎస్.పి బి.లక్ష్మీనారాయణ అభినందించారు.

## కాలభైరవ దేవస్థానంలో విశేష పూజలు



జరుగుమల్లి, మేజర్న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామం హైవే సమీపంలో ఉన్న శ్రీ ప్రసన్న కాలభైరవ దేవస్థానం ఆలయంలో అమావాస్య పురస్కరించుకొని మంగళవారం విశేష పూజలు కార్యక్రమం చేపట్టినట్టు ఆలయ అర్చకులు బి.ఆంజనేయులు తెలిపారు. ఇక్కడ పూజల కోసం వచ్చిన భక్తులందరికీ నాజర్ల హరిణి హర్షిని మనీషా భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం చేపట్టినట్టు అర్చకులు తెలిపారు.

## దుర్గమ్మ గుడిని అభివృద్ధి చేయాలి

గిద్దలూరు, మేజర్న్యూస్: నగర పంచాయితి, నల్లబండ బజారు నందు దుర్గమ్మగుడి కలదు. ఈ దుర్గమ్మ గుడి కొండకు అనుకొని వున్నది. సుమారు కొన్ని సంవత్సరముల క్రిందట చీమలదిన్నె అంకయ్య సతీమణి లక్ష్మమ్మ దంపతులు, గుడిమెట్ట వెంకటేశ్వర్లు కుటుంబము ఈ గుడిని దాతల సహకారముతో దుర్గమ్మను ప్రతిష్టించడం జరిగినది. గత కొన్ని నెలలుగా దుర్గమ్మ గుడికి కాల సమయం ప్రకారం ధూపము, దీపము, నైవేద్యము లేకుండా జరుగుతుంది. గిద్దలూరు పట్టణములో దుర్గమ్మ భక్తులకు వ్రతాలకు పూజలకు అమ్మవారి మాల వేసుకునే భక్తులకు విశాలమైన ప్రదేశము వున్న గుడి దుర్గమ్మగుడి ఈ గుడిని అభివృద్ధిపరచినచో మాలవేసుకునే అమ్మవారి భక్తులకు ఈ గుడి సౌకర్యవంతంగా వుంటున్నది. ఈ గుడి వెనుకవైపున వున్న నల్లకొండ పేరుతో నల్లబండ బజారు ఏర్పడినది. ఈ దుర్గమ్మ గుడి దేవాదాయ శాఖవారి సహకారంతో ధూప, దీప నైవేద్యములు కాలసమయం ప్రకారం వుంచేలా చేయగలరని ఆశిస్తున్నామన్నారు. అలాగే ఈ గుడిని విజయవాడ దుర్గమ్మ గుడి తరహాలో అభివృద్ధి పరచాలని పిడతల వెంకట రమేష్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు కోరారు.

## బ్యాంకు డిపాజిట్లపై కొటేషన్లు స్వీకరణ

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం అదేవిధంగా భైరవకోన భైరవేశ్వర స్వామి దేవస్థానంలకు సంబంధించి ఫిక్సుడు డిపాజిట్ల మీద అత్యధిక వడ్డీరేట్లుకు బ్యాంకర్ల నుండి కొటేషన్లు స్వీకరిస్తున్నట్లు నారాయణస్వామి దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజు నరసింహబాబు,భైరవకోన ఇఓ డి.వంశీకృష్ణారెడ్డి తెలిపారు. జూన్ నెల రెండవ తేది ఉదయం 11గంటల వరకు ఆసక్తికలిగిన బ్యాంకర్లు కొటేషన్లు ఇవ్వాలని ఇఓలు ఒకప్రకటనలో తెలిపారు. వివరాలకు నారాయణస్వామి దేవస్థానంకు సంభందించి వివరములకు 8247714880 ఫోన్ నెంబరును సంప్రదించాలని అదేవిధంగా భైరవకోన దేవస్థానంకు సంబంధించి 8790445950, 7330748208 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## వివాహిత ఆత్మహత్య



దర్శి, మేజర్న్యూస్: క్షణికావేశంలో మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని తూర్పు వీరయపాలెంకి చెందిన చెరుగూరి వెంకట రత్నం అను ఆమె తన భర్త బాల సుందర రాజు సోమవారం రాత్రి ఆమెని అన్నం ఎందుకు వండలేదు అని అడిగినందుకు ఆమె మనస్తాపం చెంది క్షణికావేశంలో మంగళవారం తెల్లవారు జామున ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయింది. ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకుదర్శి ఎస్ఐ మురళీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి ఇరువురి సంతానం కలరు. క్షణిక ఆవేశానికి లోనై ఆత్మహత్యలు చేసుకోవద్దని ఆ విధంగా చేసుకున్నట్లయితే తమ బిడ్డలు అనాధలు అవుతారని ఆ కుటుంబం చిన్నాభిన్నమవుతుందని క్షణికవేశానికి లోనై ఆత్మహత్యలకు పాల్పడద్దని ఎస్సై మురళి సూచించారు. ఏవైనా చిన్న సమస్యలు ఉంటే శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఎస్ఐ మురళీ సూచించారు.

## దాతృత్వాన్ని చాటిన జనసేన నాయకులు వెలుగు కాశీరావు



తర్లుపాడు, మేజర్న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడు గ్రామానికి చెందిన వికలాంగురాలు అయినషేక్ షాకీరా కు చిరు దుకాణాన్ని ఏర్పాటు చేసిన తర్లుపాడు మండల జనసేన నాయకులు వెలుగు కాశీరావు, తన బాల్య మిత్రురాలు పదవితరగతి మిత్రురాలు అయిన షేక్ షాకీరా వికలాంగురాలు అయిన ఆమె స్వయం ఉపాధి తో ఒకరిపై ఆధారపడకుండ ఎన్నో సంవత్సరాల నుండి ఆమె స్వయంగా చిన్నపాటి హోటల్ తో జీవనం సాగిస్తున్న ఆమెకు తన పదవ తరగతి మిత్రుడు అయిన వెలుగు కాశీరావుని సహాయం కోరగా స్పందించిన తర్లుపాడు జనసేన మండల నాయకులు వెలుగు కాశీరావు చిన్నపాటి రేకుల బంకు దుకాణం, సరిపడ దుకాణానికి సరుకులు ఏర్పాటు చేశారు. తర్లుపాడు ముస్లిం బజార్లో షేక్ షాకీరా ఇంటివద్ద ఏర్పాటు చేసిన చిరు దుకాణాన్ని వెలుగు కాశీరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా, ఇమామ్ షేక్ మౌలానా అబ్దుల్ రెహ్మాన్ ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. తనకు ఉపాధి అవకాశం కల్పించిన తన మిత్రుడు వెలుగు కాశీరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ముప్వా సురేష్, గంజరపల్లి మహేష్, గుంటు మోషే, సురే సువర్ణ, సిద్ధం కృష్ణవేణి, కొండెబోయిన సునీల్, పఠాన్ కరీముల్లా, గడ్డం బాలరాజు, మస్తాన్, టిడిపి నాయకులు షేక్ ఖాసీం వలి, మేకల వెంకట్, షేక్ ఖైరు, షేక్ అఫ్రోజ్, షేక్ ఓం, షేక్ బాషా, కొంగని పోలయ్య, పొదిలి కిట్టు, జనసైనికులు వెంకట్, సాగర్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర సాధన ప్రతి ఒక్కరి లక్ష్యం



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: సమాజంలో ప్రతిఒక్కరు యోగాసనాలు అలవాటు చేసుకుని సంపూర్ణ ఆరోగ్యం పొందాలని అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యసాధనలో యోగాంధ్ర నిర్మించడానికి కృషి చేయాలని పలువురు అధికారులు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇఓపిఆర్డీ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగా వలన ఎటువంటి వ్యాధులు రాకుండా మంచి ఆరోగ్యం పొందవచ్చని ప్రతిఒక్కరు దినసరి కార్యక్రమంలో యోగాసనాలు తప్పనిసరిగా చేయాలని అన్నారు. అనంతరం వివిధ రకాల యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డీ రమణయ్య, మండల పరిషత్ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురి కూలీలకు గాయాలు



టంగుటూరు, మేజర్ న్యూస్: ట్రాక్టర్ను కంటైనర్ లారీ ఢీకొన్న ప్రమా దంలో నలుగురు కూలీలకు గాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై వి.నాగ మల్లేశ్వరరావు తెలిపిన ప్రకారం సూరారెడ్డిపాలెం గ్రామానికి చెందిన నల్లగొర్ల అశోక్ ట్రాక్టర్పై పొగాకు కూలీలతో పాటు పొగాకుతో సూరారెడ్డిపాలెం గ్రామం నుండి తూర్పు నాయుడుపాలెం గ్రామానికి వెళుతుండగా బాబాయ్ హోటల్ దగ్గర జాతీయ రహదారిపై ఒంగోలు వైపు నుండి చెన్నై వైపుకు వెళుతున్న కంటైనర్ లారీ ట్రాక్టర్ను గుద్దినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్లో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలైనట్లు తెలిపారు. వీరిలో వెంకటేశ్వర్లుకు కాలు విరగగా, జక్కయ్య, మార్కు, రాములు అనేవారికి స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. గాయపడిన వారిని వెంటనే వైద్య చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. కూలీలను గుద్ది పారిపోతున్న కంటైనర్ లారీని చిల్లకూరు వద్ద స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు.



## మహానాడుకు తరలివెళ్లిన తమ్ముళ్లు

పంగులూరు, మేజర్‌న్యూస్: కడపలో జరుగుతున్న మహానాడుకు జే పంగులూరు మండలం నుండి మండల నాయకులు గ్రామ పార్టీ ప్రెసిడెంట్లు కార్యకర్తలు తరలి వెళ్లారు. ముప్పవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు వేల్పుల మరియుదాసు, రాణిగావరం పార్టీ అధ్యక్షుడు భూమా పెద్దిరెడ్డి, బోదాడ గ్రామ పార్టీ అధ్యక్షుడు మన్నే వెంకయ్య, బో రెడ్డి ఓబుల్ రెడ్డి, గరిమిడి జగన్ మోహన్‌రావు, మూరకొండ సుబ్బారావు, నార్నె సుబ్బారావు, అశోక్, గొట్టిపాటి కాజా స్వామి, గద్దం నాగేశ్వరావు గారు, బ్రహ్మానంద స్వామి, జాగరమూడి శ్రీనివాసరావు, వెల్టూరు శ్రీనివాసరావు, ఉన్నం రవికుమార్,,శ్రీనివాస్ రెడ్డి , బత్తుల వెంకట్రావు, మాగులూరు ప్రభాకర్ రావు,,ప్రశాంత్ కుమార్, మద్దినేని అనిల్, నంది పాటి సుబ్బారావు, రాణింగవరం నుండి 25 మంది కుటుంబ సాధికారిక సారథులు అందరూ పాల్గొన్నారు.

## మహానాడులో రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ సంధ్యారాణి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: కడపలో జరిగిన మహానాడు కార్యక్రమంలో మంగళవారం మొదటి రోజు ఎంతో కోలాహలంతో పండగ వాతావరణం నెలకొంది. ఈ పండగ వాతావరణంలో మన ఆంధ్ర రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను మైనార్టీ సెల్ జిల్లా షేక్ మంజూర్ బాషా మర్యాదపూర్వకంగా కలిశారు.

## మహానాడులో పామూరు టిడిపి నేతలు



పామూరు, మేజర్ న్యూస్ : కడపలో ప్రారంభం అయిన మహానాడులో పామూరు మండల టిడిపి నేతలు పాల్గొన్నారు. టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు,పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), బొల్లా నరసింహారావు, బొల్లా మహాలక్ష్మి,బొల్లా ఝాన్సీ, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు కోటపాటి నరసింహారావు, గుర్రం వెంకటేశ్వర్లు, పందిటి హరీష్, ఆకుపాటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.










# మహిళల ఆర్థికోన్నతిపై ప్రత్యేక దృష్టి

**మెరుగైన జీవనోపాధి కోసం రుణాలు మంజూరు చేయాలి**

**జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: మహిళా శక్తిని కుటుంబ, సమాజ చోదక శక్తిగా మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. బ్యాంకర్లు కూడా స్వయం సహాయక సంఘ సభ్యులకు ఈ దిశగా రుణాలు ఇచ్చి అండగా నిలవాలని ఆమె కోరారు. ఎస్.హెచ్.జి మహిళలకు 2025 -26 ఆర్థిక సంవత్సరానికి ఇచ్చే వార్షిక రుణ, జీవనోపాధి కార్యాచరణ ప్రణాళికపై మంగళవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో డి.ఆర్.డి.ఏ. మెప్మా అధికారులతోనూ, బ్యాంకర్లతోనూ కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా జనాభాలో నాలుగో వంతుగా సుమారు నాలుగున్నర లక్షల మంది స్వయం సహాయక సంఘ మహిళలు ఉన్నట్లు చెప్పారు. జిల్లాలో బలమైన సంఘటిత ఆర్థిక శక్తిగా స్వయం సహాయక మహిళలు ఉన్నందున ప్రస్తుతం వివిధ ప్రత్యేక ఇతివృత్తాలతో యోగా సాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎస్.హెచ్.జి మహిళలతో యోగాసన కార్యక్రమాలు ప్రకాశం జిల్లాలో నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళా వ్యాపారవేత్త తయారు కావాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ దృష్ట్యా వ్యక్తిగత అవసరాల కంటే మెరుగైన జీవనోపాధి కోసం రుణాలు మంజూరు చేసేలా డిఆర్డిఏ ప్రణాళిక రూపొందించిందని చెప్పారు. డిఆర్డిఏ తో బ్యాంకర్లు సమన్వయం చేసుకోవాలని ఆమె సూచించారు. బోగస్ గ్రూపులను, రుణాలు తీసుకోవడంలో డూప్లికేషన్‌లను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. మహిళలు పొదుపు చేసుకున్న డబ్బులలో 10శాతం నిల్వ ఉంచి మిగతా నిధులను వారికే రుణాలుగా మంజూరుచేయాలని బ్యాంకర్లకు కలెక్టర్ సూచించారు. లక్ష మంది మహిళా వ్యాపారవేత్తలను తయారు చేసే క్రమంలో జూన్ 5వ తేదీ నాటికి మన జిల్లాలో 1720 యూనిట్లు అందుబాటులోకి రావాలనేది రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యమని ఆమె తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సర వార్షిక రుణ ప్రణాళిక పోస్టరును ఈ సందర్భంగా కలెక్టర్, ఇతర అధికారులు, బ్యాంకర్లు ఆవిష్కరించారు.

# ఖైదీల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా జైలును సందర్శించిన ఎస్పీ ఏఆర్ దామోదర్**







ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా జైలు భద్రత దృష్ట్యా మంగళవారం ఎస్పీ ఒంగోలులోని జిల్లా జైలును సందర్శించారు. జిల్లా కారాగారం పరిసరాలను, ఖైదీల గదులు, జైలు హాస్పిటల్ తదితర అన్ని ప్రదేశాలను తిరిగి పరిశీలించారు. అనంతరం జైలులో అంతర్గత భద్రతపై జైలు అధికారులకు సెక్యూరిటీ రివ్యూ కమిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జైలులో ప్రస్తుతం ఉన్న భద్రతా వ్యవస్థ, భవిష్యత్తులో తీసుకోబోయే చర్యలు ఇతర విషయాలపై చర్చించి పలు సూచనలు తెలిపారు. జైలు భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా అత్యున్నత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. ఖైదీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన భద్రత నడుమ జైలు నడిచేలా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లా జైలుతో పాటు జిల్లాలోని సబ్ జైళ్లలో రిమాండ్‌లో ఉన్న ఖైదీలను తరలించే సమయంలో పోలీస్ మరియు జైలు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని, జైళ్లలో భద్రతా లోపాలు తలెత్తకుండా అవసరమైన/అదనపు సిబ్బంది ఉండేలా చూసుకోవాలన్నారు. ఖైదీల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరిస్తూ, ఖైదీలలో పరివర్తన కోసం తీసుకోవలసిన సత్ప్రవర్తనా చర్యలపై జైలు అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్పీ వెంట జైలు సూపరింటెండెంట్ పి. వరుణా రెడ్డి, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ విజయకృష్ణ, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐ సీతారామి రెడ్డి, జిల్లా జైలర్ రమేష్, యం.శ్రీనివాసరావు, యన్.శ్రీనివాసరావు, కారాగార వైద్యాధికారి డా యస్.వి.యస్ బ్రహ్మతేజ తదితరులు ఉన్నారు.

## వైభవంగా సీతారాముల, గ్రామదేవతల ఉత్సవాలు



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్:మండలంలోని డిజిపేట పంచాయతీ ఒబ్బిరెడ్డిపల్లె గ్రామంలో సోమ, మంగళ వారం జరిగిన సీతారామలక్ష్మణ కళ్యాణ మహోత్సవం అంకాలమ్మ పోలేరమ్మ గ్రామదేవతల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో గ్రామానికి చెందిన డిజిపేట ఎంపిటిసి మితికేల ప్రభావతి గురవయ్య దంపతులు, ఉభయ దాతలు ప్రత్యేక పూజలు చేసి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించి అదేవిధంగా అమ్మవార్లను దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భజన కార్యక్రమం నిర్వహించి అనంతరం భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మితికేల ప్రభావతి గురవయ్య, గ్రామపెద్దలు, ఉభయదాతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## షెడ్‌లపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని రాజుపాలెం, లక్ష్మీపురం గ్రామ పంచాయతీ నందు జిల్లా పంచాయతీ అధికారి సమక్షంలో ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ వద్ద సెకండ్ లెవెల్ సెగ్రిగేషన్ సంబంధించి, షెడ్ దగ్గర అన్ని కార్యక్రమాలను పర్యవేక్షించి సూచనలు చేశారు. గ్రామపంచాయతీలను పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా ఉంచుటకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అందుకు అవసరమైన అదనపు పారిశుధ్య సిబ్బందిని ప్రక్క గ్రామ పంచాయతీల నుండి డిప్లాయ్ చేసుకోవాలని సూచించారు. ఆర్.ఎల్.పురం గ్రామపంచాయతీని పారిశుధ్యం నందు రాష్ట్రం లోనే ముందు వరసలో ఉంచాలని ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చీమకుర్తి పి.అజిత, డిపిఆర్సి సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.